క్లుప్తంగా

యువత రక్తదానం



నగరదోణలో రక్తదానం శిబిరం

చిప్పగిరి: డక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా మండలంలోని నగరడోణ గ్రామంలో స్టార్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఆదివారం ఏర్పాటు చేశారు. పలువురు యువకలు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. శిబిరంలో 76 మంది యువకులు రక్తదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు హరిప్రసాద్‌యాదవ్, సర్పంచ్ నాగేంద్ర, లింగారెడ్డి, పవన్ రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్య స్వామికి షష్టి పూజలు



దాతలకు స్వామివారి జ్ఞాపిక అందజేస్తున్న ఆలయ నిర్వాహకులు

మద్దికెర: సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ఆదివారం షష్టి పురస్కరించుకొని విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి దేవసేన, శ్రీవల్లి సమేతంగా కొలువుదీర్చి అర్చకులు హోమాలు జరిపించారు. పంచామృతాభిషేకం, కుంకుమార్చన, ఆకుపూజలు, మహామంగళహారతి తది తర కార్యక్రమాలు నిర్వహించారు. పూజలకు విచ్చేసిన భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ నిర్వాహకులు విజయ్, దాతలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే సామాజిక సాధికారత



వైఎస్సార్‌సీపీలో చేరిన హాలహర్వికి చెందిన కురువ కార్యకర్తలు

ఆలూరు రూరల్: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు న్యాయం జరగాలన్నా, సామాజిక సాధికారత సాకారం కావాలన్నా వైఎస్సార్‌సీపీతోనే సాధ్యమని వైఎస్సార్‌సీపీ నాయకుడు చంద్రశేఖర్ అన్నారు. ఆయన ఆదివారం హాలహర్వి మండలంలో బేవినహాల్, శ్రీధర్‌హాల్, కొక్కరచేడు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్ జగనన్న పేదలకు చేసిన మంచి, అందించిన సంక్షేమ పథకాలు చరిత్రలో నిలిచిపోతాయన్నారు. హాలహర్విలో కురువ సామాజికవర్గానికి చెందిన రాజశేఖర్, సిద్ద, కరి లింగప్ప, నాగరాజు, కర్రెప్ప గాదిలింగ, శివప్ప, నల్లారెడ్డితో పాటు 30 కుటుంబాల వారు వైఎస్సార్‌సీపీలో చేరగా ఆయన సాదరంగా ఆహ్వానించారు. ఎన్నికల్లో పార్టీ విజయానికి సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు.

కర్ణాటక మద్యం స్వాధీనం



స్వాధీనం చేసుకున్న మద్యాన్ని చూపుతున్న ఎస్‌ఐ తిమ్మయ్య

నందవరం: అక్రమంగా కర్ణాటక మద్యాన్ని తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ తిమ్మయ్య తెలిపారు. ఆదివారం స్థానిక పోలీసు స్టేషన్‌లో ఎస్‌ఐ మాట్లాడుతూ.. నందవరం మండల పరిధిలోని నాగలదిన్నె పోలీస్ చెక్‌పోస్టు వద్ద వాహనాల తనిఖీ నిర్వహించామన్నారు. నందవరం మండలం గురజాల గ్రామానికి చెందిన బెస్త నాగరాజు అలియాస్ రాజు అనే వ్యక్తి కర్ణాటక మద్యాన్ని తరలిస్తుడంగా పట్టుకున్నట్లు చెప్పారు. నిందితుడి నుంచి కర్ణాటక మద్యం 288 జాన్స్ ఒరిజినల్ చాయిస్ విస్కీ 90 ఎంఎల్ టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని, బైక్‌ను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. ఎవరైనా అక్రమంగా మద్యం రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తనిఖీల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ట పూజలు

ఆదోని అర్బన్: పట్టణంలోని శ్రీసత్యనారాయణస్వామి ఆలయంలో వేంకటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన ఆదివారం శాస్త్రోక్తంగా జరిగింది. ఆలయ నిర్వాహకుడు గిరయ్యాచారుల ఆధ్వర్యంలో హోమ పూజలు, కలశ స్థాపన, గణపతిపూజ, నవగ్రహ పూజ, గణపతి హోమం, మూలమంత్ర హోమం తదితర పూజలు జరిగాయి. సోమవారం వేంకటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

నేడు విరూపాక్షి పర్యటన

ఆస్పరి: మండల కేంద్రంలో సోమవారం వైఎస్సార్‌సీపీ ఆలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బుసినె విరుపాక్షి పర్యటించనున్నట్లు ఆ పార్టీ మండల కన్వీనర్ పెద్దయ్య ఆదివారం తెలిపారు. గ్రామంలో ప్రభుత్వ పథకాలు గురించి ప్రజలకు వివరిస్తారని చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

సీఎంపై హత్యాయత్నం హేయమైన చర్య

- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక
- ఎమ్మిగనూరులో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన, ర్యాలీ



ఎమ్మిగనూరులో నల్ల రిబ్బన్లతో ర్యాలీలో పాల్గొన్న బుట్టా రేణుక, పార్టీ శ్రేణులు

ఎమ్మిగనూరు టౌన్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బస్సు యాత్రకు ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక హత్యాయత్నానికి పాల్పడడం హేయమైన చర్య అని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక పేర్కొన్నారు. సీఎం జగన్‌పై దాడిని నిరసిస్తూ.. ఆదివారం పట్టణంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులతో కలిసి నల్ల బ్యాడ్జీలు ధరించి సోమప్ప సర్కిల్ నుంచి శాంతియుత ర్యాలీ నిర్వహించి అంబేడ్కర్ సర్కిల్ వద్ద విలేకరులతో మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో రాజకీయంగా ఎదుర్కోవాలేగానీ భౌతిక దాడులకు పాల్పడడం సమంజసం కాదన్నారు. ప్రతిపక్షాలు జగనన్నను ఎదుర్కోలేక ఇలాంటి దుశ్చర్యలకు దిగడం దారుణమన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగంలో ప్రజాస్వామ్యంలో ఎలాంటి పాలన ఉండాలి, ప్రజల నుంచి ఎలాంటి ఆదరణ పొందాలన్నది చెప్పారన్నారు. అలాంటిది ప్రతిపక్షాలు ఎలాగైనా బస్సు యాత్రను ఆపాలన్న దురుద్దేశంతో ఇలాంటి దాడులకు పూనుకోవడం పద్ధతి కాదన్నారు. సీఎం జగనన్న ఇలాంటి దాడులకు భయపడరని, ప్రజలు ఇచ్చిన ధైర్యంతో బస్సు యాత్ర విజయవంతంగా కొనసాగుతుందన్నారు. దాడికి పాల్పడిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని, ఈ దుశ్చర్య వెనుక ఉన్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బుట్టా శివనీలకంఠ, రుద్రగౌడ్, బుట్టా శారదమ్మ, మాచాని వెంకటేష్, సునీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గోనెగండ్ల: 'మేమంతా సిద్ధం' బస్సు యాత్రలో భాగంగా విజయవాడ చేరుకున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై హత్యాయత్నానికి పాల్పడడం హేయమైన చర్య అని వైఎస్సార్‌సీపీ మండల యూత్ అధ్యక్షుడు బందెనవాజ్ అన్నారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆదివారం నాయకులు సీఎం జగన్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ నిరసన తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ.. బస్సుయాత్రకు ప్రజల నుంచి వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక ప్రతిపక్ష నాయకులు దాడి చేయడం దారుణమన్నారు. సీఎం ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని, దీనిపై పోలీసులు సమగ్ర విచారణ చేసి నిందితులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సీఎం జగన్ భద్రత కోసం సరైన సెక్యూరిటీని ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. నాయకులు గోవింద్, పద్మనాభం, చికెన్‌రాజా, మాబువలి, తదితరులు పాల్గొన్నారు.

సీఎంపై హత్యాయత్నం కూటమి కుట్రే

ఆలూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన 'మేమంతా సిద్ధం' బస్సు యాత్రకు ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనే కుట్రల కూటమి హత్యాయతం చేయించిందని వైఎస్సార్‌సీపీ ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి బుసినె విరూపాక్షి, వైకుంఠం మల్లికార్జున చౌదరి, మహిళా సంఘం నాయకురాలు శశికళ, కృష్ణమోహన్, బీసీ మాదన్న, జనార్దన్‌నాయుడు తదితరులు ఆరోపించారు. ఈ సందర్భంగా ఆలూరు అంబేడ్కర్ సర్కిల్‌లో ఆదివారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సీఎంపై హత్యాయత్నానికి నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ.. వైఎస్ జగనన్నను రాజకీయంగా ఎదుర్కోలేకే కూటమి నేతలు ఇలాంటి కుట్రలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. జనం మద్దకు వైఎస్ జగనన్నకే ఉందని, ఆయన మరోసారి సీఎం కావడాన్ని ఎవరూ అడ్డుకోలేరని స్పష్టం చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చిప్పగిరి: విజయవాడలో మేమంతా సిద్ధం సభలో ముఖ్యమంత్రి జగనన్నపై శనివారం జరిగిన దాడి హేయమైన చర్య అని ఎంపీపీ జూటూరు హేమలత అన్నారు. ఆమె ఆదివారం మాట్లాడుతూ ముఖ్యమంత్రికి జనంలో ఉన్న ఆదరణ చూసి ఓర్వలేక అల్లరిమూకల చేత దాడి చేయించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని అన్ని పార్టీలు ఏకమైనా వారికి లేని జనాదరణ సీఎం జగనన్నకు ఉండడంతోనే ఓర్వలేక ఇలాంటి పిరికిపంద చర్యలకు పాల్పడతున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగనన్నకు భద్రత పెంచాలని విజ్ఞప్తి చేశారు.

సీఎంపై హత్యాయత్నం అమానుషం

హొళగుంద: బస్సు యాత్ర చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై హత్యాయత్నం హేయమైన చర్య అని, ఇలాంటి దాడులతో భయభ్రాంతులకు గురిచేద్దామన్న టీడీపీ నాయకుల కల నెరవేరదని స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు స్పష్టం చేశారు. ఆదివారం హొళగుందలో నాయకులు ఈశా, మల్లికార్జున, కెంచప్ప, పంపాపతి, రమేశ్, బసవ, రామకృష్ణ, వన్నూరప్ప తదితరులు మాట్లాడుతూ.. యాత్రలో భాగంగా బస్సుపై ఉన్న సీఎం జగన్‌పై పథకం ప్రకారమే రాయితో దాడి చేశారన్నారు. దీంట్లో పెద్ద కుట్ర దాగి ఉందని అంతమందిలో సీఎం జగన్‌పై గురిచూసి పదునైన వస్తువు విసరడం చూస్తే ఇలాంటి పనుల్లో ఆరితేరిన దుండుగులతో దాడి చేయించినట్లు ఉందన్నారు. టీడీపీ నాయకులు ఎన్ని కుట్రలు చేసినా సీఎం జగన్ ప్రభంజనాన్ని అడ్డుకోలేరని, వారికి ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం నేర్పుతారన్నారు.



హొళగుందలో నిరసన తెలుపుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

దేవనకొండ: సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై శనివారం జరిగిన దాడి అమానుషమని వైఎస్సార్‌సీపీ ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి, నియోజకవర్గ ఎన్నికల అబ్జర్వర్ సురేందర్ రెడ్డి, మహిళా నాయకురాలు శశికళ అన్నారు. వారు ఆదివారం దేవనకొండలోని బస్టాండు వద్దనున్న అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ.. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు కుట్ర పూరితంగానే వైఎస్ జగన్‌పై దాడి చేయించారని, ప్రజలు అన్నీ గమనిస్తున్నారన్నారు. ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. నాయకులు వెంకటేష్, కొత్తకాపు మధుసూదన్‌రెడ్డి, జలంధర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలే బుద్ధి చెబుతారు





వెల్దుర్తిలో నల్లరిబ్బన్లతో నిరసన వ్యక్తం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, మద్దికెరలో...



పత్తికొండలో నిరసన తెలుపుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

వెల్దుర్తి(కృష్ణగిరి): సీఎం వైఎస్ జగన్‌పై హత్యాయత్నం చేసి చంకలు గుద్దుకుంటున్న ప్రతిపక్షానికి మే 13వ తేదీన ప్రజలు తమ ఓటుతో బుద్ధి చెబుతారని వైఎస్సార్‌సీపీ నాయకులు కంగాటి రామ్మోహన్ రెడ్డి, బొమ్మన రవిరెడ్డి, దేశాయ్ సమీర్‌కుమార్ రెడ్డి, దాదిపోగు సుంకన్న అన్నారు. వారు ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో మండల నాయకులు, కార్యకర్తలతో కలిసి ముందుగా అంబేడ్కర్ జయంతి పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సీఎం జగన్ బస్సు యాత్రలో ఆయనపై జరిగిన హత్యాయత్నానికి నిరసనగా నల్లరిబ్బన్లు ధరించి మౌన ప్రదర్శన చేశారు. అనంతరం మాట్లాడుతూ సీఎంపై హత్యాయత్నాన్ని మూకుమ్మడిగా ఖండించారు. పిరికిపంద చర్యగా వర్ణించారు. అంబేడ్కర్ రాసిన రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచేలా ప్రవర్తిస్తున్న ప్రతిపక్షాలు జగనన్న బస్సుయాత్రకు వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక హత్యా రాజకీయాలు చేస్తున్నట్లు ఆరోపించారు. నాయకులు వెంకటేశ్వరరెడ్డి, కృష్ణారెడ్డి, వెంకట్‌నాయుడు, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు మూల్యం చెల్లించక తప్పదు

తుగ్గలి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై అల్లరిమూకల ద్వారా దాడి చేయించిన చంద్రబాబు తగిన మూల్యం చెల్లించక తప్పదని మండల వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. ఆదివారం తుగ్గలిలో వైఎస్సార్‌సీపీ నాయకులు శ్రీనివాసరెడ్డి, మండలాధ్యక్షుడు జిట్టా నాగేష్‌యాదవ్, జెడ్పీటీసీ సభ్యుడు పులికొండనాయక్, నారాయణనాయక్, గోపాల్‌రెడ్డి, టీఎండీ హుసేన్, చాంద్‌బాషా తదితర నాయకులు వైఎస్ జగన్‌పై జరిగిన దాడిని ఖండించారు. ఓటమి తప్పదన్న నిరాశ నిస్పృహలతో చంద్రబాబు తన దిగజారుడుతనంతో దాడి చేయించడం దుర్మార్గమన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో దాడులకు తెగబడ్డ వారిని ప్రజలే తరిమికొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు.

ప్రజాదరణ చూసి ఓర్వలేక దాడులు

మద్దికెర: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన బస్సు యాత్రకు ప్రతి చోటా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, రోజురోజుకు పెరుగుతున్న ప్రజాదరణ చేసి ఓర్వలేక ప్రతిపక్షాలు హత్యా ప్రయత్నాలు, దాడులు చేస్తూ ఆనందాన్ని పొందుతున్నాయని జెడ్పీటీసీ మురళీధర్‌రెడ్డి, ఎంపీపీ అనిత, సర్పంచ్ సుహాసిని, మండల కన్వీనర్ వెంకటేశ్వర్లు ఆరోపించారు. వారు ఆదివారం మాట్లాడుతూ.. అందరూ మెచ్చుకునేలా రాజకీయాలు చేయాలని, ఈసడించుకునేలా చేయరాదన్నారు. సీఎంపై జరిగిన హత్యాయత్నాన్ని ప్రతిపక్ష నేతగా ఖండించాల్సింది పోయి హేళనగా మాట్లాడడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. ఓటమి భయంతోనే దాడులకు పూనుకుంటున్నారని దుయ్యబట్టారు. ఇలాంటి తగిన బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. మండల కన్వీనర్ వెంకటేశ్వర్లు, నాయకులు ప్రతాప్, సుధాకర్, ఆంజనేయులు, రామకృష్ణ పాల్గొన్నారు.

పత్తికొండ రూరల్: బస్సుయాత్రలో భాగంగా విజయవాడ సింగ్‌నగర్‌లో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై అల్లరిమూకలు హత్యాయత్నానికి పాల్పడడం దుర్మార్గమైన చర్య అని వైఎస్సార్‌సీపీ జిల్లా పార్లమెంటరీ అధికార ప్రతినిధి శ్రీరంగడు, ఎంపీపీ నారాయణదాసు అన్నారు. ఆదివారం పట్టణంలో అంబేడ్కర్ విగ్రహం కూడలిలో జగన్‌పై దాడిని ఖండిస్తూ నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపారు. జనక్షేత్రంలో జననీరాజనం అందుకుంటున్న సీఎం జగన్‌ను టార్గెట్ చేసి కొన్ని అరాచక శక్తులు ఆయన్ను అంతమొందించేందుకు కుట్రలు చేశారని ఆరోపించారు. జగన్ త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు. నాయకులు సోమశేఖర్, రామచంద్ర, పులికొండ, తిప్పయ్య, నరసింహులు, హుస్సేన్, గణపతి పాల్గొన్నారు.

కూటమి కుట్రలను తిప్పికొడదాం





అవ్వా బాగున్నావా.. వృద్ధురాలిని ఆప్యాయంగా పలకరిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి బుసినె విరూపాక్షి, పార్టీలోకి చేరిన వారికి కండువాలు వేస్తున్న నాయకులు

దేవనకొండ: సీఎం వైఎస్ జగనన్నపై దాడి పిరికిపంద చర్య అని, కూటమి కుట్రలను తిప్పికొట్టాలని వైఎస్సార్‌సీపీ ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి బుసినె విరూపాక్షి పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం మండలంలోని సింగాపురం, పొట్లపాడు, కొత్తపేట, పుల్లాపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయనకు ప్రజలు పూల వర్షం కురిపిస్తూ నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా విరూపాక్షి మాట్లాడుతూ.. వైఎస్సార్‌సీపీ పాలనలో పేద కుటుంబాలకు రూ.3 లక్షల వరకు లబ్ధి చేకూరిందని వివరించారు. గతంలో చంద్రబాబునాయుడు 600 హామీలిచ్చి వాటిని నెరవేర్చకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేశారని గుర్తుచేశారు. ప్రజా సంకల్ప యాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ వైఎస్ జగనన్న నెరవేర్చారని వివరించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తున్న వైఎస్ జగనన్న మళ్లీ సీఎం కావాలా వద్దా అని ప్రజలను అడుగ్గా.. జగనన్నే సీఎం కావాలంటూ ముక్తకంఠంతో బదులిచ్చారు. సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గుర్తు ఫ్యాన్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. జిల్లా జేసీఎస్ కన్వీనర్ సురేందర్ రెడ్డి, పార్టీ నాయకులు తపాల శ్రీను, శశికళ, రాజారెడ్డి, ప్రేమనాథరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, దివాకర్‌నాయుడు, లుముంబా, మల్లికార్జునరెడ్డి, సోమిరెడ్డి, కొత్తపేట బాబు, అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్సీపీలోకి భారీగా చేరికలు

దేవనకొండలో టీడీపీకి కంచుకోటగా భావిస్తున్న కోట్ల సుజాతమ్మ వర్గీయులైన బేతపల్లి, పల్లెదొడ్డి, చెల్లిచెలిమిల, కె.వెంకటాపురం గ్రామాలకు చెందిన దాదాపు 300 కుటుంబాలు ఎమ్మెల్యే అభ్యర్థి విరూపాక్షి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి ఆయన పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. దేవనకొండలో టీడీపీ పూర్తిస్థాయిలో పట్టు కోల్పోయిందని, అఖండ మెజార్టీతో విరూపాక్షిని గెలిపించుకుంటామని పార్టీలోకి చేరిన వారు చెప్పారు. జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, సిద్ధాంతాలు మెచ్చి పార్టీలోకి చేరుతున్నట్లు వారు స్పష్టం చేశారు.

వైఎస్సార్‌సీపీతోనే సంక్షేమాభివృద్ధి



ఎమ్మిగనూరు 28వ వార్డులో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక

ఎమ్మిగనూరుటౌన్: సీఎం వైఎస్ జగనన్నతోనే పేదల సంక్షేమం, రాష్ట్ర సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని, మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టారేణుక కోరారు. ఆమె ఆదివారం సాయంత్రం పట్టణంలోని 28వ వార్డు వెంకటాపురం కాలనీలో కౌన్సిలర్ బోయ బజారి, వీరశైవలింగాయత్ చైర్మన్ రుద్రగౌడ్‌లతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. ప్రతి గడపకు వెళ్లి జగనన్న అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ముందుకుసాగారు. వైఎస్సార్‌సీపీకి మద్దతిచ్చి ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేయాలని అభ్యర్థించారు. పేదలకు సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ఏర్పాటుకు మద్దతివ్వాలని కోరారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే మళ్లీ జన్మభూమి కమిటీలు ఏర్పాటు చేసి జగనన్న సంక్షేమ పథకాలు రద్దుచేస్తారన్నారు. గత టీడీపీ పాలనలో ఏ ఒక్క కుటుంబం కుడా సంక్షేమ పథకాలతో లబ్ధి పొందలేదని, మరోసారి మోసపూరిత హామీలతో ఓట్ల కోసం వచ్చే వారిని నమ్మి మోసపోవద్దన్నారు. ఐదేళ్ల జగనన్న పాలనలో అవినీతికి తావులేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్ల వద్దకే సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం జగనన్నదే అన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు బుట్టా శివనీలకంఠ, రంగన్న, సోమేష్, దేవేంద్ర, బీఎన్ నాగరాజు, భాస్కర్ రెడ్డి, మాధవస్వామి, రఫీ, తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి



ఎమ్మిగనూరులో పోస్టర్‌ను విడుదల చేస్తున్న టౌన్ సీఐ మధుసూదన్‌రావు, ఫైర్ ఎస్‌ఐ



ఆలూరులో అగ్నిమాపక వారోత్సవాల కరపత్రాలు ఆవిష్కరిస్తున్న సిబ్బంది

ఆలూరు రూరల్: అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని ఆలూరు అగ్నిమాపక అధికారి ఖాద్రి, సామాజిక కార్యకర్త కమలాకర్ నాయుడు సూచించారు. ఆదివారం స్థానిక ఫైర్ స్టేషన్ ఆవరణలో అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభించి కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 1944లో ముంబాయి డాక్‌యార్డ్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో 360 మంది మరణించారన్నారు. అప్పటినుంచి ఏటా ఏప్రిల్ 14 నుంచి 20వ తేదీ వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తున్నారన్నారు. వేసవిలో ఎక్కువగా అగ్ని ప్రమాదాలు సంభవిస్తుంటాయని తగిన జాగ్రత్తలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చన్నారు. అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అగ్ని ప్రమాదం సంభవిస్తే 101 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయాలని సూచించారు. అంతకుముందు రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పులమాలలు వేసి నివాళులర్పించారు.

ఎమ్మిగనూరులో..

ఎమ్మిగనూరురూరల్: అగ్నిప్రమాదాలపై ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని పట్టణ సీఐ మధుసూదన్‌రావు పేర్కొన్నారు. స్థానిక అగ్నిమాపక కేంద్రంలో ఫైర్ ఆఫీసర్ ఆంజనేయులు ఆధ్వర్యంలో అగ్నిమాపక వారోత్సవాలను సీఐ ప్రారంభించారు. ముందుగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఫైర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పేదరికాన్ని జయించి ఇంటర్‌లో ప్రతిభ



పింజరి మాబుసుబాని

హొళగుంద: పేదరికం వెంటాడుతున్నా ఎదురీది చదువులో రాణిస్తున్నాడు హొళగుంద మండలం సుళువాయి గ్రామానికి చెందిన పింజరి మాబుసుబాని. ఈ బాలుడు హొళగుంద ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీసీ గ్రూపు చదువుతున్నాడు. ఇటీవల వెలువడిన ఇంటర్మీడియెట్ ఫలితాల్లో 927 మార్కులు సాధించి ఆదర్శంగా నిలిచాడు. బాలుడి తల్లిదండ్రులు శాషాబు, కాశింబీ కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. కష్టాల్లో ఉన్నా పైచదువులు చదివేందుకు సిద్ధమవుతున్న మాబుసుబాని లాంటి విద్యార్థులకు దాతలు ప్రోత్సాహం అందిస్తే మరింత ఉన్నత స్థాయికి ఎదిగేందుకు ఆస్కారం ఉంటుంది. తల్లిదండ్రులు కూలీనాలీ చేస్తూ కష్టపడి చదివించారని వారు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పైచదువులు చదివి ఉన్నత స్థాయికి ఎదుగుతానని మాబుసుబాని అంటున్నాడు.

రాజ్యాంగ నిర్మాతకు ఘననివాళి



ఎమ్మిగనూరులో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బుట్టా రేణుక



ఆస్పరిలో నివాళులర్పిస్తున్న బుసినె విరుపాక్షి, వైఎస్సార్‌సీపీ నాయకులు



ముగతిలో నివాళులర్పిస్తున్న దళిత నాయకులు



వెల్దుర్తిలో నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు



జొన్నగిరిలో అంబేద్కర్ చిత్రపటం ఊరేగింపు

సాక్షి నెట్‌వర్క్: భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి ఉత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. వాడవాడలా అంబేడ్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు అధికారులు, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలుచోట్ల కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. వక్తలు మాట్లాడుతూ.. రాజ్యాంగ రూపకల్పనలో అంబేడ్కర్ కృషిని కొనియాడారు. పేదల తలరాతలు మార్చేలా రాజ్యాంగాన్ని రూపొందించారని వివరించారు. అంబేడ్కర్ ఆశయసాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. వైఎస్సార్‌సీపీ నాయకులు మాట్లాడుతూ.. అంటరానితనం నిర్మూలనకు అక్షరమనే ఆయుధాన్ని ఎక్కుపెట్టిన దార్శనికుడు అంబేడ్కర్ అని కొనియాడారు. ఆయన రాసిన రాజ్యాంగం వల్లనే బడుగు బలహీన వర్గాల వారికి సమాన హక్కులు, అవకాశాలు లభిస్తున్నాయన్నారు. ఆ మహనీయుడు భావితరాలకు గుర్తుండేలా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం 206 అడుగుల అంబేడ్కర్ విగ్రహం (స్టాట్యూ ఆఫ్ సోషల్ జస్టిస్), స్మృతివనం ఏర్పాటు చేయడం దేశానికే తలమానికం అన్నారు.



గాజులదిన్నె స్టేజ్ వద్ద అంబేడ్కర్ విగ్రహానికి నివాళుల్పరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



మద్దికెరలో నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ, సర్పంచ్, నాయకులు



హొళగుందలో నివాళుర్పిస్తున్న దళిత సంఘాల నాయకులు